


5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు
5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా
అందచేత

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -155 బుధవారం 3 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# లాజిస్టిక్స్ గేట్ వేగా తూర్పు తీరం

## ఇది రాష్ట్ర భవిష్యత్తును మార్చే మాస్టర్ ప్లాన్: సీఎం చంద్రబాబు


ప్రతి ఓడరేవుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన

జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానించేలా సమీకృత వ్యవస్థ

పొరుగు రాష్ట్రాల కార్గో రవాణాను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి

త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్, లాజిస్టిక్స్ యూనివర్సిటీ ఏర్పాటు

పోర్టుల వద్ద పారిశ్రామిక క్లస్టర్లు, టౌన్ షిప్ ల నిర్మాణానికి ప్రణాళికలు



**అమరావతి,( సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ ను తూర్పు తీరానికి ప్రధాన మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఓడరేవును జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మార్చేందుకు వీలుగా జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానిస్తూ ఒక సమగ్రమైన కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఈ కీలక ప్రణాళికతో ఏపీని దేశంలోనే అగ్రగామి లాజిస్టిక్స్ హబ్ గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో...



## కోట్లాది తల్లులకు జరిగిన అవమానం

రాజకుటుంబంలో పుట్టిన రాహుల్ కు ఒక పేద తల్లి పడిన బాధ,

ఆమె కొడుకు పోరాటం అర్థం కావు: ప్రధాని మోదీ

తన తల్లి హీరాబెన్‌పై అనుచిత వ్యాఖ్యలు, తీవ్రంగా స్పందించిన మోదీ

న్యూఢిల్లీ సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త): దివంగతురాలైన తన తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి బీహార్ లో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగంతో స్పందించారు. అది కేవలం తన తల్లికి జరిగిన అవమానం కాదని, దేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులను కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బీజేపీ ఆరోపించింది. మిగతా 2లో...



## ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్

అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త): బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. మిగతా 2లో...

## అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

నగరం ఆకర్షణీయంగా కనిపించేలా నిర్మాణాలు

52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో చంద్రబాబు


2లో.

## సుగాలి ప్రీతి కేసు దర్యాప్తు సీబీఐకి



కీలక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం!

ఈ కేసుపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి

ఎల్లుండి కేబినెట్ సమావేశంలో చర్చకు రానున్న అంశం

**అమరావతి, సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన సుగాలి ప్రీతి కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీనికి సంబంధించి త్వరలోనే సీబీఐకి అధికారికంగా లేఖ రాయనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన సీఐడీ ఉన్నతాధికారులతో సమావేశమై కేసు పురోగతిపై ఆరా తీశారుమిగతా 2లో...

## 'ఓరి నీ పాసుగాల' జగన్ పై లోకేశ్ సెటైర్లు

పులివెందుల పర్యటనలో ఉన్న జగన్

జగన్ ను కలిసేందుకు పాస్ లు జారీ చేశారనే వార్త వైరల్

కార్యకర్తలను కలిసేందుకు పాసులు ఏందయ్యా : లోకేశ్ సెటైర్



**అమరావతి, సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** ఓరి నీ పాసుగాల! .. అంటూ వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు. మిగతా 2లో...

## కేంద్రం ఎన్ఈపీకి తెలంగాణ చెక్.. సొంత విద్యా విధానానికి శ్రీకారం

కేంద్రం ఎన్ఈపీకి బదులు తెలంగాణ సొంత విద్యా విధానం


నూతన పాలసీ రూపకల్పనకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారు కేశవరావు నియామకం

అక్టోబరు 30లోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ఆదేశం

'తెలంగాణ రైజింగ్-2027' లక్ష్యంగా విద్యా సంస్కరణలు

2026-27 నుంచి కొత్త విధానం అమలుకు ప్రణాళిక


2లో.

## వైఎస్ఆర్ కు జగన్ నివాళి

ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన వైఎస్ జగన్

మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి

ఏపీ వ్యాప్తంగా వైఎస్ఆర్ కు నివాళులర్పిస్తున్న నేతలు, అభిమానులు

**అమరావతి, సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, అభిమానులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పాల్గొని నివాళులర్పించారు. మిగతా 2లో...



## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టు ఊరట



కాళేశ్వరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

- కేసీఆర్, హరీశ్ పిటిషన్లపై విచారణ అక్టోబర్ 7కి వాయిదా
- అప్పటి వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. మిగతా 2లో...

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



## వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

### వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్

ఉచిత విద్యుత్ అంటే వైఎస్

ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే

ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి

వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా

సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

హైదరాబాద్, **సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని మిగతా 2లో...



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## 'ఓరి నీ పాసుగాల' జగన్ పై లోకేశ్ సెటైర్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన నివాళి అర్పించారు. మరోవైపు, పులివెందులలో జగన్ ను కలవడానికి వైసీపీ వీఐపీ పాస్ లు అందజేసింది అనే వార్త వైరల్ అయింది. దీనిపై నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఓరి నీ పాసుగాల! సినిమా ఫంక్షన్లకు వీఐపీ పాసులు విన్నాం గానీ.. సొంత నియోజకవర్గంలో సొంత పార్టీ కార్యకర్తలను కలవడానికి పాసులు ఏందయ్యా? ఎప్పుడూ వినలే.. చూడలే" అంటూ పోస్ట్ చేశారు.

## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల కేసును దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం ఉండదని కూడా ఏజీ స్పష్టం చేశారు.

ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడింది. వెకేషన్ అనంతరం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో కేసీఆర్, హరీశ్ రావులకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.

## వైఎస్ఆర్ కు జగన్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ అర్ధాంగి విజయమ్మ, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు తదితరులు ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు.

## కోట్లాది తల్లులకు జరిగిన అవమానం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నాడు బీహార్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది మహిళలతో వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు పాల్గొన్న సభలో నా తల్లిని దూషించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి. బీహార్ ప్రజలు కూడా ఈ వ్యాఖ్యలతో బాధపడ్డారని నాకు తెలుసు" అని అన్నారు.తన తల్లి పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ, "మా బట్టల కోసం ప్రతి పైసా కూడబెట్టింది. అనారోగ్యంతో ఉన్నా పనిచేసి కుటుంబాన్ని పోషించింది. దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. తల్లి స్థానం దేవుడి కంటే గొప్పది" అని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. రాజకుటుంబాల్లో పుట్టిన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లకు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు చేసే పోరాటం అర్థం కావని విమర్శించారు. అధికారం కోసం స్వార్థంతో పనిచేస్తున్నారని, ప్రజలు తనను ఆశీర్వదించి ప్రధానిని చేస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

మోదీ తల్లిపై వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు పాట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### కేంద్రం ఎన్ఈపీకి తెలంగాణ చెక్..

# సొంత విద్యా విధానానికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ అంశంపై తటస్థ వైఖరితో ఉన్న రాష్ట్ర సర్కార్, తాజాగా సొంత పాలసీ రూపకల్పన కోసం ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. అవసరమైతే మరో సభ్యుడిని నియమించుకునే అధికారాన్ని ఛైర్మన్‌కు కల్పించారు. ఈ కమిటీ అక్టోబరు 30వ తేదీలోగా తమ నివేదికను ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది.

'తెలంగాణ రైజింగ్-2027' లక్ష్యానికి అనుగుణంగా కొత్త విద్యా విధానం ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. డిజిటల్ బోధన, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, పరిశోధనలు, అంతర్జాతీయ అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పారిశ్రామిక రంగానికి, విద్యాసంస్థలకు మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు తగిన సూచనలు చేయాలని కోరింది. పాఠశాల విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకు అన్ని స్థాయిల్లో అవసరమైన సంస్కరణలను ఈ కమిటీ సిఫారసు చేయనుంది.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను కాషాయీకరణ చేసేందుకే ఎన్ఈపీ-2020ని ఏకపక్షంగా తీసుకొచ్చిందని పలు రాష్ట్రాలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించి సొంత విధానాలను రూపొందించుకుంటున్నాయి. ఇప్పటివరకు తటస్థంగా ఉన్న తెలంగాణ సైతం ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ఎన్ఈపీలోని వివాదాస్పద అంశాలను పక్కనపెట్టి, రాష్ట్ర అవసరాలకు తగినట్లుగా కొన్ని ముఖ్యమైన అంశాలను స్వీకరించి ఈ కొత్త విధానాన్ని రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన విద్యా విధానాన్ని 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

హైదరాబాద్,, సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత



ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# లాజిస్టిక్స్ గేట్ వేగా తూర్పు తీరం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నాడు విశాఖపట్నంలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్'కు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు ఉన్న సహజ అనుకూలతలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. "మన రాష్ట్రానికి కేవలం మన అవసరాల కోసమే కాకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, కర్ణాటక వంటి భూపరివేష్టిత రాష్ట్రాల కార్గో రవాణాకు కూడా కీలక కేంద్రంగా మారే అపారమైన అవకాశం ఉంది. వారి సరుకును ఏపీ పోర్టుల ద్వారానే ప్రపంచానికి చేరవేసేలా ఒక పటిష్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నాం" అని వివరించారు.

రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేందుకు సమీకృత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. "ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మించబోయే ఓడరేవులను కలుపుతూ జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎయిర్ కార్గో సదుపాయాలు, అంతర్గత జలమార్గాలను అనుసంధానిస్తాం. దీనికోసం ప్రతి పోర్టుకు ఒక ప్రత్యేక కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ ఉంటుంది. గోదావరి, కృష్ణా నదుల ద్వారా సుమారు 1,500 కిలోమీటర్ల మేర అంతర్గత జల రవాణాకు అవకాశాలున్నాయి. వీటితో పాటు, ఒకప్పుడు వాణిజ్యానికి జీవనాడిగా ఉన్న బకింగ్ హామ్ కెనాల్ ను పునరుద్ధరించి కాకినాడ-చెన్నై మధ్య జల రవాణాను తిరిగి ప్రారంభిస్తాం. ఈ చర్యలతో రవాణా వ్యయం గణనీయంగా తగ్గుతుంది" అని చంద్రబాబు అన్నారు.

ఈ సదస్సుకు ముందు ముఖ్యమంత్రి, దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన, టెర్మినళ్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్ వంటి అంశాలపై వారితో విస్తృతంగా చర్చించారు. భారీ నౌకలు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పు తీరంలో ఏపీలో మాత్రమే ఉన్నాయని, ఇది మనకు సానుకూల అంశం అని పేర్కొన్నారు.

### అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు-, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ-, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ- కూడా అమరావతిలో ఏర్పాటు- కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు- చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు- అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు- రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు- అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

## సుగాలి ప్రీతి కేసు దర్యాప్తు సీబీఐకి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి గళం విప్పుతున్న విషయం తెలిసిందే. అప్పట్లో ఆయన కర్నూలు వెళ్లి సుగాలి ప్రీతి కుటుంబాన్ని పరామర్శించి, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆనాడు పవన్ కల్యాణ్ ఒత్తిడితో గత వైసీపీ ప్రభుత్వం కేసు విచారణలో కొంత కదలిక తీసుకువచ్చినప్పటికీ, అప్పటికే కీలకమైన సాక్ష్యాధారాలు లేకుండా పోయాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో, కేసును నిష్పక్షపాతంగా విచారించాలంటే సీబీఐ జోక్యం అవసరమని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఎల్లుండి జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, అధికారికంగా ఆమోదముద్ర వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ ఆమోదం తర్వాత, కేసును సీబీఐకి బదిలీ చేసే ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించనుంది.

# వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే



రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
బుధవారం 3 సెప్టెంబర్ 2025

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

## -సింగపురం ఇమ్మానియ్యేల్ రాజ్





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపు రం ఇందిరా కుమారుడు, యువ నాయకుడు సింగపు రం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేం ద్రంలో బైరపాక విన్సెంట్ ఎల్లయ్య, గట్టు సారంగపాణి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరి గింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు, యువ నాయకుడు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ మంగళవారం రోజున మృతుల కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. అధైర్యపడొద్దనీ అన్నివిధాలాఅండగా ఉంటమన్నారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక , ఘనపూర్,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ మండలఅధ్యక్షుడు సింగపురం దయాకర్, మండల మహిళా అధ్యక్షురా లు చింత జ్యోష్న,మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, సుమలత, తాటికొండ సంపత్ యాదవ్, ప్రతుష్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి మనమైన కుంకుమ అర్చన పూజలు



**వేలేరు/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త ):** గణేష్ నవరాత్రి వేడుకలసంధర్భంగా మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో మైత్రీ గణేష్ నవరాత్రి ఉత్సవకమిటీ అధ్యక్షుడు అక్కల అశోక్ ఆద్వర్యంలో మహిళలు భక్తి శ్రద్దలతో గణపతికి కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు, ఈసంధర్భంగా జరిగిన కుంకుమ అర్చన పూజావేడుకలు గ్రామంలో పాడీ వంటలు సమృద్ధిగా పండడమేకాకుండా పిల్లాపాపలు పెద్దలు సుభిక్షంగా జీవించాలని అలాగే తమ పతులు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని వేదవండితులైన నుంకరి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా భక్తిశ్రద్దలతో సాంప్రదాయంగా కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు .

# మరో గ్రంథాలయ ఉద్యమం – పుస్తకంతో నడక

## సెప్టెంబర్ 8న హైదరాబాద్ లో



**నర్సంపేట/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక ఉద్యమ రూపం దాల్చిన మరో గ్రంథాలయ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంలో ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం సెప్టెంబర్ 8న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి చిక్కడపల్లి గ్రంథాలయం వరకు 'పుస్తకంతో నడక' కార్యక్రమం నిర్వహించబడుతున్నదని కవి, గ్రంథాలయ ఉద్యమకారుడు కాసుల రవికుమార్ తెలిపారు. చిక్కడపల్లి గ్రంథాలయంలో నిర్వహించే సమావేశంలో గ్రంథాలయ ఉద్యమకర్తలు, పుస్తక ప్రియులు, సాహితీవేత్తలు, గ్రంథాలయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేటలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సోషల్ థింకర్స్ ఫోరం నుండి డాక్టర్ జగదీశ్వర్, ఉపాధ్యాయులు రఘుపతి, డాక్టర్ వెంకట్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమాన్ని బలోపేతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

# తెల్లం వెంకట్రావు,సోయం బాబురావును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి.

## ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్.



**తల్లాడ/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని హనుమ తండా గ్రామంలో కల్లూరు మండల అధ్యక్షుడు. బానోత్ నందు నాయక్.ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్. మాట్లాడుతూ బిఆర్ఎస్. పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును మరియు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సోయి లేని సోయం బాబురావును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి వారు కోరినారు. అన్నదమ్ముల కలిసి ఉన్న ఆదివాసులు మరియు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు, ఇది రాజ్యాంగానికి విరుద్ధం అశాంతికి నెలకొనలని ప్రయత్నిస్తున్నారు, మీ సొంత రాజకీయ లబ్ధి కోసం గిరిజనుల మధ్య ఆదివాసుల మధ్య వైర్యాన్ని సృష్టించాలని చూస్తున్నారు, యావత్ తెలంగాణ బంజారా సమాజం మరియు ఆదివాసుల సంఘాలు దీన్ని పసిగడుతున్నాయి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మేం విన్నపం చేస్తున్నాము కాంగ్రెస్ అంటే గిరిజనులకు ఎనలేని అభిమానం ప్రేమ ఉంది ఇందిరాగాంధీ అంటే బంజారా బంజారా అంటే ఇందిరాగాంధీ అనే హయం నుడి ఉంది కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఈ చల్లం వెంకట్రావు ని సోయం బాబురావుని పార్టీ నుండి సస్పెండ్ చేసి గిరిజనులకు అస్తిత్వాన్ని వారి హక్కులను కాపాడాలని వారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు మౌనత్ నందు నాయక్ తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్. రామారావు నాయక్ కృష్ణా నాయక్. పులియా నాయక్. బద్రి భాయి సీతా బాయి బేబీ బాయి కుమారి బాయి పద్మా బాయి హుస్నేనీ బాయి మమతా బాయి చిలికి బాయి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దిగవత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**నర్సంపేట/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట మండల పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు ఉపాధ్యక్షుడు దౌడు భాస్కర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సిరపురపు నర్సయ్య ప్రధాన కార్యదర్శి డక్క శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు గుర్రం అచ్చయ్య ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు అల్లి రాజ్ కుమార్ గుర్రం లక్ష్మీనారాయణ నర్ర రవి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అభిమానూలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరంపై సీబీఐ విచారణను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళన



**బయ్యారం/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త): ౧** బిఆర్ఎస్ పార్టీ పై రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా అసెంబ్లీలో అర్ధరాత్రి ప్రవేశపెట్టిందని కాళేశ్వరంపై కాయిగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలుకు నిరుసనుగా రాష్ట్రవ్యాప్త ఆయిదోళనులుకు బీఆర్ఎస్ వర్కియగ్ ప్రెసిడెయిట్ మాజీ మయిత్రి కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులుతో మంగళవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డులో పార్టీ నాయకులు,వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు,ఎ ాయకులు, బైఠాయించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. కాయిగ్రెస్ పార్టీ కాలేశ్వరం పైన కుట్రలు చేస్తోయిదుని ఆరోపిపియిచారు. తెలయిగాణ వరుప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతయిగా మూసేసి నదీ జలాలును ఆయిధ్రాకు తరలియిచేయిదుకు రేవయిత్ కుట్రలు చేస్తున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆరోపించారు. బీజేపీ కాయిగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రలును సమర్థయిగా తిప్పి కొట్టాలని అన్నారు. ఇది కేసీఆర్పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలయిగాణ నదీ జలాలును పక్క రాష్ట్రాలుకు తరలియిచి, కాళేశ్వరాన్ని ఎయిడుబొట్టే ప్రయత్నయిలో భాగమేనని మోర్కొన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని అన్నారు. నిన్నటి దాకా సీబీఐకి వ్యతిరేకయిగా మాట్లాడిన రేవయిత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎయిదుకు మార్చాడని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆంగోతు బిందు,గంగుల సత్యనారాయణ,ఆంగోత్ శ్రీకాంత్,ఏనుగుల ఐలయ్య, భానోత్ శ్రీను నాయక్,బానోత్ లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,జరుపుల శ్రీను,రామకోటి,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్,వీరభద్రం,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘన నివాళులు.



**బయ్యారం/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించినట్లు మంగళవారం తెలిపారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రాష్ట్రనికి,రైతులకు ఎన్నో సేవలందించిన గొప్ప మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకం,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్,రైతు రుణమాఫీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఎస్సార్ అడుగు జడల్లో నడిచారని అన్నారు. ౧

# ఎన్నికల ముందు యిచ్చిన హామీలను అమలు చేయాలి.

## -జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.



**బయ్యారం / సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** ఎన్నికల ముందు యిచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని గడ్డం వెంకట్రామయ్య అన్నారు. మంగళవారం విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక ఉచిత పథకాలుహామిలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడం తప్పా ఏ ఒక్కటి అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేశానికి రైతే రాజు అని పాలకులు చెప్పడమే తప్ప రైతులకు సకాలంలో యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి రావలసిన ఎరువులు రావడంలేదని ప్రచారం చేయడం తప్ప ముందు జాగ్రత్త చర్యగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో యూరియా అందించడం కోసం తగిన చర్యలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నా,ప్రభుత్వం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా,వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బండారి ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నాగేశ్వరావు,ఊకె పద్మ, తుడుం వీరభద్రం,రామగిరి బిక్షం,తోకల వెంకన్న, నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం, రామచంద్రుల మురళి,నరసింహ,చింత వెంకన్న, తిరుమలేష్, సోమక్క,నాగేశ్వరరావు, దేశెట్టి రవి,ఐలయ్య, శేషు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు



**బయ్యారం/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై మంగళవారం రైతుల ధర్నా నిర్వహించారు. రైతులకు ఇచ్చే దానికంటే బ్లాక్ మార్కెట్ కు ఎక్కువ తరలిస్తున్నారని రైతుల ఆరోపణలు వ్యక్తిత్వం చేశారు. గత పది సంవత్సరాలుగా ఎప్పుడు ఈ పరిస్థితి లేదంటున్న రైతులు ఆవేదన వ్యక్తిత్వం చేశారు. ప్రజాపాలనలో అన్నిటికీ అరిగోస పడుతున్నామంటున్న రైతులు దుయ్యాబట్టారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ప్పటికైనా రైతులకు సరి పడ యూరియా అందించాలని ప్రభుత్వాని వేడుకొంటున్నారు. పోలీస్ ల రాకతో ధర్నా కార్యక్రమం సద్దుమానిగింది.


# 5వేలమంది విఆర్వోలకు నియామక పత్రాలు

## 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

హైదరాబాద్, **సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త)::** నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు– చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు– చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికా÷–ఫరెన్స్లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు ఊర కొనసాగుతున్న
# గణపతి నవరాత్రి ఉత్సవాలు
### -అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



**రాయపర్తి/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గణపతి మండపాల ముందు బుర్రకథలు హరికథలు కోలాటాలతో భక్తులు అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారు మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి నైవేద్యాలు సమర్పించి ముక్కులు సమర్పించుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులకు ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ మహిళ అధ్యక్షురాలు కుక్కడపు జయశ్రీ ప్రభాకర్ సభ్యులు గిరుక స్వప్న సురేష్ రుత్విక రెడ్డి గాదే లావణ్య సందీప్ రెడ్డి మోక్ష రెడ్డి గుండ్లపల్లి స్వప్న సుమన్ గుండ్ల పెల్లి కోమాల నారాయణ మొర్రి సంధ్య రాజేందర్ చిడిమిళ్ళ రవళి అశోక్ గుండ్లపల్లి రజిని భాస్కర్ గుండ్లపల్లి రజిత మధు యాక లక్ష్మి చిడిమిళ్ళ బుచ్చమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల ధర్నా



**రాయపర్తి/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త)::** మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మంగళవారం రైతులు యూరియా కోసం ధర్నా చేపట్టారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా కోసం భారీగా తరలి వచ్చారు.వుదయం నుండి లైన్ లో నిలబడి యూరియా దొరక్కపోవడంతో విరక్తి చెందిన రైతులు ఆగ్రహించారు.గత పది రోజులుగా క్రితం ఇచ్చిన టోకెన్లు యూరియా ఇవ్వకపోవడంతో రైతులు జాతీయ రహదారిపై యూరియా కోసం ధర్నా నిర్వహించారు.దీంతో రోడ్డు పై భారీగా వాహనాలు నిలిచాయి.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ధర్నా విరమింపజేసి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## ఆశ కార్యకర్తలకు వాటర్ క్యాన్ లు పంపిణి




**రాయపర్తి/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు మంగళవారం బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి 60 హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ జూనీధ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,నయీమ్,కమల, స్వర్ణకుమారి, శోభ, భాగ్యలక్ష్మి, రవీందర్ రాజు నాయక్, మధ్యస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**తల్లాడ/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో జనసేన పార్టీ అధినేత,పిఠాపురం ఎమ్మెల్యే,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లారం యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న 5 అంగన్వాడి కేంద్రాలలోని అవసరాల దృష్ట్యా కూలింగ్ వాటర్ క్యాన్లు, చాపలను పంపిణీ చేశారు. అనారోగ్యం కారణంగా పనులకు వెళ్లలేని నిరుపేదలకు నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు , చౌడ నాగేశ్వర్ రావు, కటికి నరసింహారావు ,జనసేన నాయకులు ఉయ్యూరు పవన్,పుప్పాల శివ, కటికి శ్రీకాంత్ , చాపల వెంకటేశ్వర రావు ,దుగ్గిదేవర సాయి కిషోర్, పసుపులేటి శ్రీనివాస్,గాదె నరసింహారావు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ వైఖరిని వ్యతిరేకిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నిరసన





**సత్తుపల్లి/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు పీసీ గోస్ నివేదికను తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.సీఎం డౌన్ డౌన్ కాంగ్రెస్ హఠావో %-% తెలంగాణ బచావో అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం తెలంగాణ ప్రజల ప్రాణాధారం అని, దానిపై తప్పుడు ఆరోపణలు మోపడం రాష్ట్రానికి అన్యాయం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయకునికి 108రకాల ప్రసాదాలతో నివేదన



**సత్తుపల్లి/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం కిష్టాపురం గ్రామంలో మెయిన్ రోడ్ రామాలయం వద్ద 33 వ సంవత్సర వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఈ రోజు వినాయక స్వామి వారికి 108 రకాల ప్రసాదలతో మహిళా భక్తులు నివేదన సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు వేముల విజయలక్ష్మి, గుత్తా రాధ,సుజాత, అనుమోలు రమాదేవి,తుమ్మలపల్లి అన్నపూర్ణ, మేడా హేమలత, ఓబులసెట్టి అమల తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి
### - దేశ భవిష్యత్ యువత చేతుల్లో. - బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి/సెప్టెంబర్ 2(జర్నలిస్ట్ వార్త):**యువత క్రీడల్లో రాణిస్తే ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో యువతకు క్రికెట్ కిట్ల ను అందజేశారు. ఈ సందర్భంగా యువత చదువు తో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని అన్నారు.అనంతరం మండలంలోని మహబూబ్ నగర్,బంధన పల్లి,కొత్తూరు, సన్నూరు, జయరాం తండా, గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ఉత్సవ నిర్వహకులకు విరాళాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ లిరంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,గబ్బేట యాకయ్య, సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, పెద్దగోని జీవన్, ఉబ్బని మధు, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, రమాకాంత్, గుండె రాకేష్, పెండ్లి మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి
### - తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఘన నివాళి



**తల్లాడ/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తల్లాడ , గొల్లగూడెం గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల రాజశేఖర్ రెడ్డి అందించిన ప్రోత్సాహం, ఆరోగ్యశ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా చేస్తాయన్నారు. మనమంతా ఆలోచనలను, సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం ప్రత్యేక భావించాలని చరిత్రలో కొన్ని పేజీలు చాలామందికి ఉంటాయి కానీ చరిత్ర ఫలితం గర్వపడేంత గొప్ప కథలు కొందరికే ఉంటాయి. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా జన హృదయాలను మించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతు సంక్షేమానికి మార్గదర్శక జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ని కాపా సుధాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడకండి
### - హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం



**తల్లాడ/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ కొర్రపాటి ప్రత్యూష అధ్యక్షతన ఆశా కార్యకర్తలకు బహుజన అభ్యుదయ సేవా సమితి అనుబంధ సంస్థ అయిన హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మానవ హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మంగళవారం మాట్లాడుతూ మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు,లీగల్ మెట్రాలజీ యాక్ట్, వినియోగదారుల హక్కు చట్టాలను గూర్చి వివరించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో వ్యక్తిగత ఫోటోలను షేర్ చేయవద్దని, డీపీ ఫోటోలని మార్చుకోవాలని కోరారు. ఆన్లైన్ లో మోసపోయామని తెలిసిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని చెప్పారు. అనంతరం నేషనల్ ప్రెసిడెంట్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్రనాథ్ మాట్లాడుతూ మహిళలను సాయంత్రం 6 గంటల తర్వాత గానీ, ఉదయం 6 గంటల లోపు గానీ పోలీసులు అరెస్ట్ చేయకూడదని, విచారణ నిమిత్తం మహిళలను స్టేషన్ కు పిలువకూడదని చట్టం చెబుతుంది. కావున చట్టాలను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ నేషనల్ మహిళా వింగ్ అధ్యక్షురాలు ఆదూరి మణి, నేషనల్ జనరల్ సెక్రటరీ చిల్లిముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ గంజాయి కుమారి, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి పల్లెపాము డానియల్ తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబురావులు పాల్గొన్నారు మాట్లాడారు.

జర్నలిస్ట్ వార్త



## కాంగ్రెస్,బిజెపి పార్టీలు కలిసివచ్చినా

# కెసిఆర్ ని ఏం చేయలేరు....

### కాలేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని అబద్ధాలు - రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ప్రజా నాయకుడు కేసీఆర్


















**వర్ధన్నపేట/సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్,బిజెపి పార్టీలు కలిసివచ్చినా కెసిఆర్ ని ఏం చేయలేరని వర్ధన్నపేట మాజీ ఎంపిపి అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి లు అన్నారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు,మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, వర్ధన్నపేట మండల కేంద్రంలో మంగళవారం ధర్నా కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల.కుమారస్వామి,పట్టణ అధ్యక్షులు గోధుమల.మదు ఆధ్వర్యములో నిర్వహించారు. ధర్నా నిర్వహించడం తో భారీ కంఖ్యలో వాహనాలు నిలిచి పోయాయి పోలీస్ జోక్యం తో ట్రాఫిక్ ఇబంది లేకుండా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి పార్టీలు కలిసివచ్చినా కెసిఆర్ ని ఏం చేయలేరన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని అబద్ధాలు చెపుతు అభివృద్ధి మాట మరిచాలని గుర్తు చేశారు.రాష్ట్రన్ని అభివృద్ధి పథంలో నడిపిన ప్రజా నాయకుడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా కాలేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ కాలంలో నిర్మాణం చేసి తెలంగాణ రైతంగానికి రెండు పంటలకు సాగు నీటిని అందించడం జరిగిందన్నారు. దీనిని ఓర్చుకోలేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రాంతాన్ని మరొకసారి ఎడారిగా మార్చేందుకు ఆంధ్ర సీఎంతో ఒప్పందం చేసుకొని బనకాచెర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తూ కాలేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని అబద్ధాలు చెబుతూ కెసిఆర్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు అన్నారు.కాంగ్రెస్,బిజెపి ఎన్ని పార్టీలు వచ్చినా కెసిఆర్ ని ఏం చేయలేరు, కెసిఆర్ పాలనా పై అవగాహన కలిగి తెలంగాణ రాష్ట్రన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిన మహానేత కెసిఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ల్లో మండల ఇన్చార్జి చింతల.యాదగిరి,ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జు సంపత్ రెడ్డి,వైస్ ఎంపీపీ చొప్పారి.సోమయ్య,మాజీ సర్పంచులు సుంకర్ సాంబయ్య,మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుకొండ. వేణుగోపాలురావు, పోనుగోటి.భాస్కరరావు, ముత్యం. సంపత్, గూగులోత్. గోపాల్ మాలోత్ వెంకన్న, కార్రా .వెంకటరెడ్డి, ఆరెల్లి.అంజన్నరావు, పెంచాల కుమారస్వామి, పస్తం రాజు,మంద సతీష్, ఎంపీటీసీలు దుగ్యాల మాధవరావు, మరిపట్ల సురేష్, గుగులోతు. మంగులల్,పిట్టల రమేష్,సోమయ్య, సీనియర్ నాయకులు సిల్వర్ కుమార్ స్వామి, తుమ్మల యాకయ్య,మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, ఎండ్ రహీం,మార్థ. సారంగపాణి, అంబటి.ఎల్లాస్వామి, పిట్టల.రాజు,కౌన్సిలర్లు పూజారు రఘు భానోత్.శ్రీను,కోదాటి దేవేందర్రావు,యూత్ అధ్యక్షులు పోనుగోటి చందర్రావు,తిరుపతి సురేష్,అన్ని గ్రామల పార్టీ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

### తెలంగాణ ప్రభుత్వం సిఫారసు



హైదరాబాద్,, **సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):**కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు- ఎన్‌డీఎస్‌ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

## జూబ్లీహిల్ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

హైదరాబాద్,, **సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సన్నాహకాలు మొదలయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 2,04,288 మంది, మహిళా ఓటర్లు 1,88,356 మంది కాగా, మూడవ లింగానికి చెందిన వారు 25 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు- చేసినట్లు- సమాచారం. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 17 వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25లోపు ఫిర్యాదులు, అర్జీల పరిష్కారం పూర్తిచేయనున్నారు. అనంతరం సెప్టెంబర్ 30, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఈ ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా భావిస్తున్నారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

### మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్, **సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):**ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్టులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

## కుటుంబం కన్నా పార్టీ ముఖ్యమని చాటిన కెసిఆర్

### పార్టీ ఎమ్మెల్యేలు వివేకానంద, పల్లాల స్పందన

హైదరాబాద్, **సెప్టెంబర్2(జర్నలిస్ట్ వార్త):**ఎమ్మెల్సీ కవిత పనులవల్ల బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మని అన్నారు. వివేకానంద మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి నష్టం చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని నిర్ణయం తీసుకున్నారని, తప్పు చేస్తే కుటుంబసభ్యులనైనా సహించనని కెసిఆర్ గతంలోనే చెప్పారని తెలియజేశారు. కన్న బిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని వివేకానంద పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని.. కూతురైన, బంధువువైనా సరే.. పార్టీ శ్రేయస్సే కేసీఆర్‌కు ముఖ్యమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. కవిత కాంగ్రెస్ పార్టీ ఉచ్చులో పడి బీఆర్ఎస్ సీనియర్ నాయకులపై బాధ్యత రహితమైన ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రాంతీయ పార్టీలలో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి



అలవాటని విమర్శించారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతినకుండా కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని.. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. నేత కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గత కొద్ది రోజులుగా కవిత ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, పార్టీ కీలక నేతలకు వ్యతిరేకంగా మాట్లాడటంతో కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు- ప్రకటనలో పేర్కొన్నారు. కవిత సస్పెండ్‌ను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ స్వాగతిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. కొంతకాలంగా పార్టీకి నష్టం కలిగించేలా కవిత వ్యవహరిస్తున్నారన్నారు. కవిత సస్పెన్షన్ విషయంలో పార్టీ సరైన నిర్ణయం తీసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ తన కుమార్తె కవిత కంటే పార్టీ భవిష్యత్తు ముఖ్యమని సందేశం ఇచ్చారన్నారు. అయితే కవిత చేస్తున్న ఆరోపణలను ఎవరూ విశ్వసించరని గుర్తు చేశారు. కష్ట కాలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉండాల్సిన కవిత శత్రువులకు చేయూత నివ్వడంతో తమ మనసులు బాధిస్తున్నాయని బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ప్రభావం ఏమీ ఉండదంటూ ఆయన జోస్యం చెప్పారు.